# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : సోమవారం 26 మే 2025

DIGITAL EDITION




## కేసీఆర్ అవినీతిని ఈటల బయట పెట్టాలి



ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యే బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు రాష్ట్ర పార్టీ తరపున పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు.కేసీఆర్ చేసిన అవినీతిని ఈ సందర్భంగా కమిషన్ ముందు బయట పెట్టాలని ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫెయిల్ అయ్యాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, కాంగ్రెస్ పాలనలో అదే పరిస్థితి పునరావృతం అవుతోందని చెప్పారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేతగానితనాన్ని బీజేపీపై రుద్దుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు కవిత లేఖ రాయడంపై మాట్లాడుతూ దోచుకున్న డబ్బు పంచుకోవడం కోసం లేఖలు రాసుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

## 3 వేల టోల్ చెల్లిస్తే.. ఏడాదంతా హైవేలపై ప్రయాణం




ప్రజా గొంతుక డెస్క్ సొంత వాహనాల్లో హైవేలపై తరచూ ప్రయాణాలు చేసేవారికి కేంద్ర ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇవ్వబోతోంది.ప్రయాణంలో భాగంగా పదే పదే టోల్ ట్యాక్స్, ఫాస్టాగ్ రీచార్జి ఇబ్బందులు లేకుండా.. ఒకేసారి రూ.3 వేలు చెల్లిస్తే ఏడాదంతా ప్రయాణించేలా కొత్త టోల్ పాలసీని తీసుకురానుంది. ఇందుకు సంబంధించిన ముసాయిదాలో రెండు చెల్లింపు విధానాలను ప్రతిపాదించనుంది. మొదటిది.. వాహన యజమాని రూ.3 వేల వార్షిక రుసుము చెల్లిస్తే ఏడాదిపాటు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెసవేలు, రాష్ట్ర ఎక్స్‌ప్రెసవేలపై ఎటువంటి పరిమితులు లేకుండా ప్రయాణించవచ్చు. ఇక రెండోది.. రూ.50 చెల్లింపుతో 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించే అవకాశం కల్పించడం. తక్కువగా ప్రయాణాలు చేసేవారికి ఈ విధానం ప్రయోజనకరం కానుంది. ఇంతకుముందు రూ.30 వేలు చెల్లించి 15 ఏళ్లపాటు పరిమితులు లేకుండా ప్రయాణించే అవకాశం కల్పించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పక్కన పెట్టనుంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే హైవేలపై వాహనదారులు మరింత స్వేచ్ఛగా ప్రయాణించవచ్చు.

## శరవేగంగా మహానాడు ఏర్పాట్లు

ప్రజా గొంతుక డెస్క్ వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో 27, 28, 29న నిర్వహించనున్న టిడిపి మహానాడు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి.145 ఎకరాల సువిశాల మైదానంలో వందలాది మంది కార్మికులు రాత్రింబవళ్లు మహానాడు ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమై ఉన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు సవిత, జనార్ధన్‌రెడ్డి, ఆర్థిక, హెూం తదితర మంత్రుల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చురుకైన టిడిపి కేడర్‌తో కూడిన 13 కమిటీలతో నిర్వహణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు




## తిరుమలకు పోటెత్తిన భక్తులు



ప్రజా గొంతుక డెస్క్ వేసవి సెలవులతో గత వారం రోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. వైకుంఠం కంపార్టుమెంట్లు, నారాయణ గిరి షెడ్లు, బయట క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల కోసం టీటీడీ నిరంతరాయంగా అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టింది. టీటీడీ యంత్రాంగం కృషితో శనివారం 90,211 మంది భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కలిగింది.

## ప్రారంభమైన రేషన్ కార్డు సేవలు

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలోకొత్త రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వాట్సాప్ గవర్నెన్స్ రూపంలో రేషన్ కార్డుల సేవలు ప్రారంభం అయ్యాయి. **9552300009** నంబర్ కు హాయ్ అనే మెసేజ్ చేస్తే సేవలను ఎంచుకోవాలని ఆప్షన్ వస్తుంది.



## మహిళల సత్తా దేశానికే ఆదర్శం:

ప్రజా గొంతుక డెస్క్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసిద్ధి గాంచిన మన్ కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా మహిళలు ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించడంలో సంగారెడ్డి మహిళలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు.ముఖ్యంగా డ్రోన్ సాంకేతికతను అత్యుత్తమంగా వినియోగిస్తున్న జిల్లాగా సంగారెడ్డిని ప్రస్తావించారు.దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వ్యవసాయ డ్రోన్ల వినియోగాన్ని సంగారెడ్డి మహిళలు పెద్ద సంఖ్యలో స్వీకరించడం విశేషమని ఆయన కొనియాడారు. పురుగుల మందుల పిచికారీ, ఫలితాల విశ్లేషణ వంటి వ్యవసాయ కార్యకలాపాల్లో ఈ డ్రోన్ల వాడకం గణనీయమైన మార్పును తీసుకొచ్చిందని మోదీ తెలిపారు.



# పశువులను తరలిస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రాంతం నుంచి గోదావరి మీదుగా హైదరాబాద్‌లోని కబేలాకు పెద్ద ఎత్తున 35 పశువులను తరలిస్తున్న లారీని అశ్వాపురం సీతారామ ప్రాజెక్టు కాలువ దగ్గర శనివారం పోలీసులు పట్టుకున్నారు.ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని లారీని సీజ్ చేశారు.పట్టుకున్న 35 పశువులను పాల్వంచ లో ఉన్న గోశాలకు తరలించామని ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.ఎవరైనా సరే పశువులను లారీల ద్వారా అక్రమంగా తరలిస్తే అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.పశువులను తరలిస్తున్నారని ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్దంగా, ప్రాధాన్యత క్రమంలో కాలనీల అభివృద్ధి

-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ "వీనస్ రాక్స్ హైట్స్" నందు దాదాపు 36.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలను ప్రణాళిక బద్దంగా, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, సమ్మయ్య యాదవ్, బాబీ చౌదరి, దూలప్ప, శివా నాయక్, జునైద్, ఆసిఫ్, ప్రసాద్, వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీసీ. వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, సలహాదారులు శివరాం ప్రసాద్, శంకర్ రెడ్డి, మధు, సంయుక్త కార్యదర్శి బాల నాగ దుర్గా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో సంక్షేమ బోర్డు సాధిస్తాం

ఈనెల 27న నిరాహార దీక్షను జయప్రదం చేయాలి
సంగిశెట్టి క్రిష్టఫర్‌టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
వలిగొండ మే 25 ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు లక్ష్యంగా అమరుల స్ఫూర్తితో సంక్షేమ బోర్డు సాధిస్తామనితెలంగాణ ఉద్యమకాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర జరుగు నిరాహార దీక్షను జయప్రదం చేయాలని రాష్ట్ర సాధన కోసం ఆనాడు సమైక్య పాలకులకు ముచ్చెమటలు పట్టించి. ఆంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గత ప్రభుత్వాలు మోసం చేశాయని రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులు హక్కులను సాధించుకోవడం పెద్ద కష్టమేమి కాదని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ రెండులోగా స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మంటి రమేష్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ భువనగిరి మండల అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్ వలిగొండ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి మండల కార్యదర్శి మంటి లింగయ్య గంగాధర్ సత్తయ్య కానుకుంట్ల పుష్పలత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాల సంఘం ఆధ్వర్యంలో రావుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 25 మే 2025



ఉప్పల్ నియోజకవర్గం లోని చిలుక నగర్ మాల సంక్షేమ సంఘం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోసంఘం సీనియర్ సభ్యులు యువకులు ముఖ్య సలహాదారులు రావుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు ప్రతి ఒకరి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.సంఘం మరింతగా ముందు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు కోంద్రా రాములు, దేవుళ్ళపురుషోత్తం, పడిగం రామ్ నర్సయ్య, పొడిశెట్టి కృష్ణ, కొంగర రామచంద్రం, బెజ్జం రవికుమార్ ,మాస శేఖర్, ఆంజనేయులు, వీరు ,మంచినీళ్ళ శ్రీనివాస్, కొంద్ర కనకరాజు, మాస దామోదర్ , రీకేష్ బాబు, శివ తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి

-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముప్పిడి సమ్మయ్య కు రూ.60,000/-, బొట్టు లత కు రూ.60,000/-, గౌరబోయిన రాజమ్మ కు రూ.28,500/-లకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు.అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ...సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ప్రతి సామాన్యుడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు.-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహ ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

మృతురాలి కుటంబానికి 5,000 ఆర్థిక సాయం డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన కిన్నెర రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5,000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.తాను అందుబాటులో లేనందువలన మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు.అదేవిధంగా మృతురాలి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోళ్ల భీమయ్య, జిల్లెల్ల చంద్రయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుసోమలింగం,సోషల్ మీడియా కన్వీనర్ పి.భాస్కర్,యాదయ్య,చిట్యాల మైసయ్య,కిన్నెరి రాజు,కాకి శివ,కిన్నెర శీను,కిన్నెరి సాయన్న,పడగల నరసింహులు,కిన్నెర పెద్ద కృష్ణయ్య,రాములు ఉన్నారు.

# శ్రద్ధాంజలి దార బాలరాజు మృతికి సంతాపం వ్యక్తం చేసినజవ్వాజి ఆనందరావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు నా సహచర మిత్రులు దారా బాలరాజు మృతి చాలా బాధాకరమైన విషయం అని బాలరాజు చనిపోయిన వార్త తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లి బాలరాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేసినారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపినారు వారితోపాటు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం జల్లేపల్లి ప్రసాద్ తదితరులు సంతాపం తెలిపినారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ నాయకుడు షేక్ అలీ.

ప్రజాసేవకు జీవితం అంకితమంటున్న యువ నాయకుడు. ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన యువ నాయకుడు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 25:



మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట చెందిన మైనార్టీ యువ నాయకుడు, షేక్ అలీ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమంటున్న యువ నాయకుడు షేక్ అలీ. సుమారుగా 10 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నాడు. రాష్ట్రంలోని తాజా, మాజీ మంత్రులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అది చిన్న వయసులోనూ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన యువ నాయకుడు, ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ మండల ప్రజల ఆశీస్సులు గ్రామ ప్రజల ఆశీస్సులు, తనకు మెండుగా ఉన్నాయని చెప్పుకోవచ్చు. అతి చిన్న వయసులోనే మండల వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన యువ నాయకుడుగా షేక్అలీ మంచి పేరు తెచ్చుకున్నారు. మండల ప్రజల యోగక్షేమాలు, గ్రామ ప్రజల యోగక్షేమాలే తనకు ముఖ్యమని, పార్టీలకు అతీతంగా, నాయకులతో కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని తెలుపడం జరిగింది.

# నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మహానేత కేసీఆర్

–బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ 125 – కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద 2బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణా సంచా కాలుస్తూ, గజామలలతో ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలుకుతూ పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మనసున్న మహానేత, పేదల పక్షపాతి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.దాదాపు 50–60 లక్షల విలువ గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందించిన ఘనత పెద్దలు కేసీఆర్ కే దక్కుతుందన్నారు.కాబట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు బేధాభిప్రాయాలు వీడి ఒక్కతాటిపై ఉండి సమస్యలు లేని సముదాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను ఆదర్శవంతమైన సముదాయంగా నిలుపాలన్నారు.2 బి.హెచ్.కే ఇళ్ల సముదాయాలలో నెలకొని ఉన్న సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, మహేష్, శివ నాయక్, నవీన్, ఆసిఫ్, ప్రసాద్, మహిళా నాయకురాలు మామి, 2బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాదుల వేణు, సలహాదారులు ఎస్.కె.సాజిద్, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలీ, కోశాధికారి బింగి యాదగిరి, ఖాసీం, పి.వి.రావు, మనోహర్, శంకర్ గౌడ్, ఎండి. షాబాద్, హర్ష, కృష్ణ, హిరణ్య కుమార్, ప్రసాద్, నర్సింగ్ రావు, రజాక్, బాబు రెడ్డి, ఎండి. అంజాద్ ఖాన్, వంశీ, సత్యా రావు, ప్రమీల, లక్ష్మీ, శ్రీనివాస్, బ్రహ్మ నాయుడు, లోకేష్, కృష్ణ రాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం..

బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు యస్.రామచంద్రారెడ్డి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక):

25–05–2025 జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామం లో మండలం బీజేపీ అధ్యక్షులు తిరుప తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ కేంద్రం లో మోడీ జీనా యకత్వం లో భారత్ శరవేగంగా దూసుకెలుతుందని పటిష్ట భద్రత, గ్రామపంచాయతీలు, మునిసిపల్ లు,మండలాలు, జిల్లా లు అన్ని రంగాలకు ప్రధాని మోడీ గారు భారీగా నిధులు ఇచ్చి శరవేగంగా అభివృద్ధి కి బీజం పడినది అదేవిదంగా జిల్లా లో పాలమూరు ఎంపీ, బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు డీకే అరుణమ్మ నాయక త్వం లో స్థానిక ఎన్నిక లలో భారీవిజ యం తథ్యం అని అన్నారు. సమావేశం అనంతరం ప్రధాని మోడీజీ నిర్వహిస్తున్న మన్ కి బాత్ చూసి మేకిన్ ఇండియా స్వచ్ఛ భారత్, యోగ, డ్రోన్ స్ప్రే, పేపర్ రీసైకిల్ తదితర విషయాలు గురించి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో రెడ్డెప్ప, రంగస్వామి, శివప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, శ్రీను, లక్ష్మణ్ గౌడ్, బలరాముడు, వసంత్, తాటికుంట నర్సింహా, లక్ష్మణ్, లోకరాజ్, విజయ్ గౌడ్, నాగరాజు, భాస్కర్ గౌడ్, డబ్బా రామన్ గౌడ్, లడ్డు రాముడు, శివ కుమార్, వీరేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, అరవింద్, నాగరాజు గౌడ్, అభినందన్ గౌడ్, రామకృష్ణ, భాగ్యమ్మ, కవిత తదితరులు పాలుగోన్నారు.

# ప్రగతి సింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కూరాకుల రాజు

**ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 25 :**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది గ్రామ అధ్యక్షుడిగా కూరాకుల రాజు, ప్రధాన కార్యదర్శిగా మూలగుండ్ల సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మాదారపు అభిలాష్ , కార్యదర్శిగా మాదాసి కుమారస్వామి మాదారపు చిరంజీవి కోశాధికారిగా గంగా రజిత కార్యవర్గ సభ్యులుగా మూలగుండ్ల రాజిరెడ్డి, కోసరి కట్టయ్య, మాదార కిరణ్, గండ్రకోట గట్టుమల్లు, పెద్దిరెడ్డి రాజిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బుచ్చిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ నాకు సహకరించిన ఎమ్మెల్యే సత్యనారాయణరావు కు మండల కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, కాంగ్రెస్ నాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.. ఆంజనేయ గౌడ్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని ఏ జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు కంచుపాడుమాజీ సర్పంచ్ శేషన్ గౌడ్ అన్న కుమారుడు గంగాధర్ గౌడ్, ఉ వెడ్స్ గొర్ల దొడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట న్న గౌడ్ గారి కూతురు సాత్విక ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్ జడ్పీ మాజీ చైర్మన్ బండారు భాస్కర్ గద్వాల నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హను మంతు నాయుడు జోగులాంబ అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్ రవి ప్రకాశ్ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ షేక్ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం నాయకు లు మరియు డా.ఆంజనేయ గౌడ్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.





# దంతాన్ పల్లి ఆడపడుచులకు చీరల పంపిణీ.

## చేసిన పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 25:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, మండల పాక్స్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలకు వచ్చిన ఆడపడుచులకు చీరలు చేయడం జరిగింది.. దంతాన్ పల్లి గ్రామంలోని ఆడపడుచులకు మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా చేతుల మీదుగా ప్రతి ఆడపడుచులకు చీర మరియు బ్యాగ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లింగం, వెంకట్ రాములు, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీలోకి కవిత డీకే అరుణ రియాక్షన్...

–కేసీఆర్ కు కవిత రాసిన లేఖపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక)

కవిత ఉద్దేశపూర్వకంగానే ఈ లేఖ రాసి, లీక్ చేయించారని ఓ వైపు, కేటీఆర్ %–% హరీష్ రావులు కలిసి ఈ లేఖను బయటకు రిలీజ్ చేయించారని మరోవైపు ప్రచారం జరుగుతోంది.బీఆర్ఎస్ లో ప్రాధాన్యత లేకపోవడంతో కొత్త పార్టీ ఏర్పాటుకు కవిత రెడీ అయ్యే, కేసీఆర్ చుట్టూ కొంతమంది కోవర్టులు ఉన్నట్టు ఆరోపించారనే చర్చ జరుగు తోంది. అయితే, బీఆర్ఎస్ ను వీడి కొత్తగా పార్టీ ఏర్పాటు చేస్తే ఆమె మరో షర్మిల అవుతుందన్న విశ్లేషణలువినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే కవిత బీజేపీలో చేరుతారు అనే ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతోంది. దీనిపై బీజేపీ ఎంపీ డీకే.అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవితను ఎట్టి పరిస్థితుల్లో బీజేపీలో చేర్చుకోమని స్పష్టం చేశారు. ఎవరిని బడితే వారిని పార్టీలో చేర్చుకోమని, పార్టీలో చేరుతామని వచ్చే వాళ్ల ప్రొఫైల్ చూసి చేర్చుకుంటామని చెప్పారు. అన్ వాంటెడ్ గెస్టులను పార్టీలోకి ఆహ్వానిం చబోమని తెలిపారు.ఇక, కేసీఆర్ కు కవిత రాసిన లేఖ ఎలా బయటకు వచ్చింది అనేది కేసీఆర్ , కేటీఆర్ , కవితకు మాత్రమే తెలియాలని చెప్పారు. డీకే.అరుణ కుటుంబ సభ్యులు లేదా కవిత సన్నిహితులే ఈ పని చేసి ఉంటారని , దీని వెనక ఎవరున్నారు అనేది కవిత సమాధానం చెప్పాలన్నారు అరుణ.






# -మర్యాదపూర్వక భేటీ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25(ప్రజా గొంతుక):


బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులును స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.. ఆంజనేయ గౌడ్ ఆదివారం శాంతినగర్ లోని ఆయన స్వగృహంలో కలిసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అలంపూర్ తాలూకాలోని పలు వివాహ శుభకార్యాలకు హాజరైన సందర్భంగా శాంతినగర్ లో వారి నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించు కున్నారు. ఈయన వెంట బీఆర్ఎస్వి నాయకులు తదితరులు ఉన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ జడ్పీటీసీ శ్యామల హనుమంతు నాయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక):




గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల,హనుమంతు నాయుడు నేడు గద్వాల నియోజకవర్గం పరిధిలోని వివిధగ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై,నూతన వధూవరులనుఅక్షింతలువేసి,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట,అంగడి బస్వరాజు,రాయపురం వీరేష్,కొళాయిభాస్కర్,బసప్ప,సామెలు,వీరేష్ గౌడ్,గంగాధర్,చాకలి శ్రీనివాసు లు,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.



# -వివాహ వేడుకలో పాల్గొన్న...

-జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్ లోని భవని పంక్షన్ హాలో తనగల చిట్టిబాబు కుమారుడు రవి కుమార్ %ఙ% ప్రసన్న మరియు అలంపూర్ చౌరస్తా ఏ జి ఆర్ పంక్షన్ హాలో గంగాధర్ గౌడ్ %ఙ% సాత్విక ల వివాహ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజ కవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాం క్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డి.ఆర్.శ్రీధర్,జమ్మిచేడు ఆనంద్,వెంకటస్వామి గౌడ్, బాలకృష్ణ నాయుడు, పటేల్ శ్రీనివాసు లు,అలంపూర్అడ్వకేట్వెంకటేష్,చిట్టిబాబు,మద్దిలేట్టి తదితరులు ఉన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొంటాం.

రైతన్నలకు భరోసా కల్పించిన పాక్స్ చైర్మన్ వెంకటరామిరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 25:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా వడ్ల తడవడం జరుగుతుంది. రైతులకు ఇబ్బంది అవుతుందని వేరే కొనుగోలు కేంద్రంలో ఉన్న హమాలీలను తీసుకువచ్చి శివంపేట కొనుగోలు కేంద్రంలో ధాన్యని దగ్గర ఉండి వడ్లను హమాలీలతో నింపిస్తున్న మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి, మరియు సీఈఓ మధు, రైతులతో మాట్లాడుతూ ప్రతి తడిసిన ధాన్యం గింజని ప్రభుత్వం కొంటుందని రైతులకు భరోసా కల్పించడం జరిగింది.

# అద్వానమైన రోడ్లు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారి కొద్ది పాటి వర్షానికే చిన్న చిన్న నీటి గుంతలతో దర్శనమిస్తుంది దీంతో ఈ రోడ్డు మార్గంలో ప్రయాణం కొనసాగించే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది ఉన్నత అధికారులు చూసీ చూడనట్లు ఉండడం దురదృష్టకరమని వాహనదారులు ఆరోపిస్తున్నారు.రాబోయే వర్షాకాలంలో ఈ రోడ్డు మరింత ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉంది అధికారులు స్పందించి రోడ్డు సమస్య పరిష్కరించాలని వాహానదా రులు డిమాండ్ చేస్తున్నారు.

# చింతా కన్నయ్య మరణం భారతీయ జనతాపార్టీ కి తీరని లోటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భారతీయ జనతా పార్టీ చర్ల మండల సీనియర్ నాయకులు చింతా కన్నయ్య గత కొంతకాలంగా అనారోగ్య కారణాల వల్ల బాధపడుతూ నిన్న అనగా(24/5/25) శనివారం సాయంత్రం 6:50 నిమిషములకు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము వీరు వీరు సహచరులైన,పెద్దాడ సత్య, పెద్దాడ బావాజీ,చిట్టి మల్ల ఆదినారాయణ,అజీజ్,కుడికాల కృష్ణ,తదితర పార్టీ సభ్యులు అందరూ కలిసి ఆ రోజుల్లో.అనగా1965లో భారతీయ జన సంఘం చర్లలో స్థాపించి అతికొద్ది కాలంలోనే పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓకే ఉప్పెనలా ప్రజల్లో చైతన్యం ఏర్పరచి 1970లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చర్ల మేజర్ గ్రామపంచాయతీని కైవసం చేసుకున్నారు.మంచిగా గూడపాటి సత్యం ఎన్నికైనారు, ఆ పంచాయతీలో ఏడవ వార్డు మెంబర్గా చింతా కన్నయ్య విజయం సాధించారు. ఆ రోజుల్లో కమ్యూనిస్టులు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న భద్రాచలం నియోజకవర్గం లో జనసం అంటే తెలియని రోజుల్లో ఇక్కడ మేజర్ గ్రామపంచాయతీని సాధించడం వారి కృషికి వారి పట్టుదలకు మచ్చుతునక అందులోచింతా కన్నయ్య పాత్ర ప్రముఖమైనది.పాత చర్ల గర్ల్స్ హై స్కూల్ స్థాపించడంలో చింతా కన్నయ్య చిట్టి మల్ల ఆదినారాయణ ముఖ్య పాత్ర వహించారు.చర్ల పరిసర ప్రాంత గిరిజన బాలికల కోసం వారికి చేరువలో స్కూలు ఉండాలని గ్రామస్తుల నుండి 12 వేల రూపాయలు విరాళంగా సేకరించి స్కూలు నిర్మాణం చేయించారు.పెద్దాడ సత్య. విద్యతోపాటు విలువలు సంస్కారం క్రమశిక్షణ కావాలని సరస్వతీ శిశు మందిరము స్థాపించడంలో వీరందరి కృషి ప్రశంసనీయం1990లో చర్ల మండలంలోని ఒకే ఒక్క ఎంపీటీసీ స్థానాన్ని గెలుపొందడం అనేది వీరి కృషి ఫలితంగానే రావులపల్లి రమేష్ విజయం సాధించారు.భారతీయ జనసంఘ నుండి భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిన తర్వాత ముత్తారం రత్తయ్య, సాధం లోకనాథం శ్రీధర్ రామచంద్రరావు,రావులపల్లి రమేష్,నక్క కన్నయ్య, బత్తుల వెంకటేశ్వర్లు తదితర కార్యకర్తలను సభ్యులను కలుపుకొని పార్టీని తుది శ్వాస వరకు పార్టీ అభివృద్ధి కోసం అంకితమైనారు.చింత కన్నయ్య మంచి స్నేహశీలి, మృదుభాషి, సహృదయుడు, పెద్దరికం మూర్భీభవించిన మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి, నిరంతర కృషివలుడు ఇంతటి ప్రతిభావంతుడను కోల్పోవడం పార్టీకి, ప్రజలకు, పద్మశాలి సంఘానికి తీరని లోటు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మా భారతీయ జనతా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియపరచుకుంటున్నాము.వారి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నవారు స్టేట్ కౌన్సిలర్ నెంబర్ కుంజా ధర్మ జిల్లా మహిళా మోర్చా కన్వీనర్ ముక్కెర కోటేశ్వరి గారు. మండల అధ్యక్షులు నూప రమేష్. జిల్లా కౌన్సిలర్ నెంబర్.బాబా పాహీం. సీనియర్ నాయకులు.సాదం లోకనాథ్. ముత్తారపు రత్తయ్య బత్తుల వెంకటేశ్వర్లు.మిల్లు రామచంద్రయ్య. బిట్రగుంట క్రాంతి కుమార్. నక్క కన్నయ్య.పొగాకు పూర్ణ చందు. గుమ్మల వేణు. విశ్వనాథం.బంధ మధు కుప్ప మాధవరావు గంజి వెంకట్రావు తదితరులు పాల్గొనడం జరిగింది.



# రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన బీజేపీజిల్లా అధ్యక్షులు

టి.రామాంజనేయులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలోని టీ.టీ.డి కళ్యాణ మండపంలో జరిగిన బి.రాములు రికార్డ్ అసిస్టెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి కుమార్తె ప్రణతి %ఙ% దేవేంద్ర నాయుడు రిసెప్షన్ వేడుకల్లో టి.రామాంజనేయులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆయురా రోగ్యాలతోను,అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించి నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు - గద్వాల వాల్మీకి సేవా సంఘం యూత్ అధ్యక్షులు బోయ జమ్మన్న,గద్వాల టౌన్ వాల్మీకి సేవా సంఘం జనరల్ సెక్రెటరీ పెయింటర్ రాము,గద్వాల టౌన్ వాల్మీకి సేవా సంఘం యూత్ జనరల్ సెక్రెటరీ మహేష్ నాయుడు, నరేష్ గౌడ్, జయసింహ యాదవ్, గోనెగండ్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా బీజేపీ

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో బీజేపీ యువ నాయకులు మసాని సాయి యొక్క బంధువు కిన్నెరి రాములమ్మ మరణించిన వార్త స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు,వెన్న ఈశ్వరప్ప తక్షణ సహాయం నిమిత్తం ఆర్థిక సహాయం అందించి వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్,బీజేపీ నాయకులు ఈరపురం యాదయ్య,ప్రశాంత్,శివ,సంతోష్, శంకర్,అశోక్,ఇతర పార్టీ నాయకులు,గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఈనెల 27న జరిగే ఆటో ఆకలి కేకల మహాసభను విజయవంతంచేద్దాం

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మే 25)




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి 2023 ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో మెదక్ లో గోడ పత్రికల విడుదల చేయడం జరిగింది . మే 27న జరిగే హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభలో అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొని ఆటో డ్రైవర్ రా ఐక్యతను చాటాలని కోరుతున్నాము కాంగ్రెస్ ప్రభుత్వం తమ మొండి వైఖరిని మార్చుకొని ఆటో డ్రైవర్ లా సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో నాన్ పొలిటికల్ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జఫిరుద్దీన్ ఉపాధ్యక్షులు రాకేష్ గో స్వామి, మెదక్ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ గారు ఖలీల్. అబ్దుల్ మతిన్ రహమత్ అలీ షాకీర్ రహమత్ మహబూబ్ సాకలి ప్రవీణ్ రాకేష్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుడుని తీవ్రంగా దాడి చేసి హింసించిన రాజోలి ఎస్సై జగదీష్ ను సస్పెండ్ చేయాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలం చిన్న ధన్వాడ గ్రామానికి చెందిన,నిరుపేద దళిత మూగ రాజశేఖర్ ను 23వ తారీఖున రాజోలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీష్ పిలిపించి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పోలీస్ స్టేషన్లో అందరూ కానిస్టేబుల్స్ చూస్తుండగానే మాదిగ లంజా కొడకా దూషించి, ఘోరమైన బూతులు తిడుతూ అకారణంగా బూటు కాళ్లతో దొమ్మల మీద తన్ని, చెంపపై కొట్టి తీవ్రంగా హింసించి 35వ సర్వే నెంబర్లకు పోతే చంపేస్తానని బెదిరింపులు చేసి మాదిగ మూగ రాజశేఖర్ ని తీవ్ర భయ భ్రాంతులకు గురి చేసి హింసించాడు, చాలా మంది పేద ప్రజలపై దాడులు చేస్తూ అవినీతులకు పాల్పడుతున్నా ఎస్ఐ జగదీష్ ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆయన మీద కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది, కేసు విషయం వెంటనే ఎస్పీ గారు చొరవ తీసుకొని జిల్లా కేంద్రానికి రాజోలి ఎస్సై జగదీష్ ను అటాచ్ చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్%ఈ% మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, మాచర్ల ప్రకాష్ , యువ నాయకులు బల్గేర ప్రతాప్, పుట్ట ప్రసాద్, కోర్నెల్, అశోక్ బాధితుడు మూగ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా నిలుద్దాం

షాద్‌నగర్‌లో 4కే ఫిట్నెస్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంరక్తదానం అనేది మానవతా విలువల కీచెరువు: మధుకర్ రెడ్డి యువత, సంఘసేవకులు పెద్దఎత్తున పాల్గొన్న దృశ్యం




షాద్‌నగర్, మే 25 (ప్రజా గొంతుక): రాష్ట్రవ్యాప్తంగా రక్త కొరత నేపథ్యంలో అనేక మంది ప్రాణాలు అర్థాంతరంగా నష్టపోతున్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, శాద్‌నగర్‌లోని 4కే ఫిట్నెస్ క్లబ్ వినూత్న ముందడుగు వేసింది. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి శిబిరాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ "ఒకసారి రక్తం ఇచ్చినవాడు, ఒక ప్రాణాన్ని నిలబెట్టినవాడే. ప్రతి ఒక్కరు ఏడాదికి ఒక్కసారి అయినా రక్తం దానం చేయాలి. మానవతా విలువలకు ఇది నిదర్శనం. రక్త కొరత సమస్యకు ఇది శాశ్వత పరిష్కార మార్గం" అని పేర్కొన్నాడు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసీమియా బాధితులు, రోడ్డు ప్రమాద పీడితులు, అత్యవసర శస్త్రచికిత్సలో ఉన్నవారికి అందించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. యువ నాయకుడు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ "ఇలాంటి సామాజిక కార్యక్రమాలు యువతలో చైతన్యం పెంచుతాయి. ఫిట్‌నెస్‌తో పాటు బాధ్యతాయుతంగా సానుకూల మార్పుకు పునాది వేస్తాయి. 4కే ఫిట్నెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం మరెందరికైనా ఆదర్శంగా నిలుస్తుంది" అని ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: రఘువీర్ రెడ్డి, ముక్తేశ్వర, వంశీ గౌడ్, వేణు గోపాల్, కోట భరత్, హాజిపల్లి నవీన్, కుర్వగడ్డ భాను, మధుసూదన్ రెడ్డి, ఉదయ్ గని, పీకేపీ, సాయి, అజ్మీర్, రఫీక్, సాత్విక్, సురేష్, చరణ్, కృష్ణమోహన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదులను భూస్థాపితం చేస్తాం

ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామ లోని 117వ, బూత్ అధ్యక్షులు పెరుమల్ల మొగులయ్య నివాసంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశం మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వీక్షించడం జరిగింది. పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో పహాల్గం గ్రామంలో ఉగ్రవాదుల చేతులలో భారత అమాయక ప్రజలు బలికవడం జరిగిన విషయం అనంతరం ఆపరేషన్ సింధూర్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరల పై భారత సైనికులు ఉక్కు పాదం మోపి ఉగ్రవాదులు మూటను భూస్థాపితం చేయడం జరిగింది. అలాగే భారత జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడాల వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్, మండల ప్రధాన కార్యదర్శి పేరుమల్ల వెంకటేష్,బిజెపి నాయకులు బాయికాడ వెంకటేష్, మిద్దె హనుమంతు,వేపూరి గోపాల్, జోగు హనుమయ్య,మైపాల్ రెడ్డి, అశోక్,అంజిలయ్య,శ్రీకాంత్,మల్లేష్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ డాన్స్ క్యాంప్ లో పాల్గొన్న చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేసిన నిర్వాహకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో పి.ఏ అకాడమీ హైద్రాబాద్ వారిచే 45 రోజులు గా సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ నిర్వహించటం జరిగింది. ఈ డ్యాన్స్ క్యాంప్ కు చర్ల మండలంలోని చిన్నారులు కు 45 రోజులు పూర్తయిన సందర్భంగా అకెడమి సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది. నిర్వాహకులు నూప ప్రశాంత్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ డాక్టర్ "నీలి ప్రకాష్ ,చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ ఇర్ప శ్రీను , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి , బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కుప్పాల సౌజన్య, మరియు పిల్లల తల్లి తండ్రులు., తదితరులు పాల్గొన్నారు..

# వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతుల కన్నీళ్లు

ప్రజా గొంతుక న్యూస్/రాయికల్ మే 25



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవల వరుస వర్షాల కారణంగా ధాన్యం తడిసి ముద్దయింది. వేళకు కొనుగోలు జరగక, తడిగా మిగిలిన ధాన్యం మొలకలు వేసింది. దానితో రైతుల ఆశలన్నీ మొలకల రూపంలో నేలరాలిపోయాయి. చేతిలో పట్టుకుని ధాన్యంలో మొలకలు ఎలా వచ్చాయో చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతుల దృశ్యాలు ప్రతి ఒక్కరిని కదిలించక మానవు. బాకీలు చేసి పండించిన పంట , 4 నెలలు పంట పండిచడం ఒక వంతు వడ్లను అమ్మడానికి కేంద్రాలలో పోసి నెల కావస్తున్న సొసైటీ వాళ్ళు కాలయాపన చేస్తూ మమ్మల్ని నట్టేట ముస్తున్నారు ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలి అని ఆవేదన వ్యక్తం చేస్తు రైతు కన్నీళ్లతో విలపిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి,రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎట్టకేలకు విడుదలైన "పూలే" బయోపిక్ చిత్రం సమానత్వం కోసం సాగినపోరాటాని కిసినీ శ్రద్ధాంజలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

సామాజిక న్యాయానికి మద్దతుగా, అణగారిన వర్గాల అస్తిత్వానికి నిలువెత్తిన గౌరవంగా రూపొందిన బాలీవుడ్ బయోపిక్ "పూలే" ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే జీవితం ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ఆదివారం ప్రసాద్ ఫిలింల్యాబ్‌లో ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గంగాపురం రాజేందర్ సినిమా వీక్షించారు. ఆయన మాట్లాడుతూ, "ఈ చిత్రం యువతకు చైతన్యం కలిగించే ప్రయత్నం. పూలే దంపతులు నెరిపిన సామాజిక మార్పు ఉద్యమం ఇలాంటి సినిమా ద్వారా మరింత ప్రజలలోకి వెళ్లాలి," అని అభిప్రాయపడ్డారు. సినిమా చివర్లో పూలే దంపతుల జీవితం స్ఫూర్తిదాయకమని, ఈ తరానికి వారి సిద్ధాంతాలు మరింత అవసరమని పలువురు స్పష్టంగా తెలిపారు. సమానత్వం, విద్య, స్త్రీ శక్తీకరణ కోసం వారు చేపట్టిన ఉద్యమం సినిమాతో తిరిగి ప్రత్యక్షమైంది. చిత్రంలో ప్రతీక్ గాంధీ జ్యోతిరావు పూలేగా, పత్రలేఖ సావిత్రిబాయిగా నటించి జీవితాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, ఆది శ్రీనివాస్, ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఈటలకు బాబయ్య మునక్కాయ రుచి

షాద్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ వంటకాలను వడ్డించి ఆత్మీయత ప్రదర్శించిన బాబయ్య షాద్ నగర్:ప్రజా గొంతుక

బీజేపీ మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ ఇటీవల షాద్‌నగర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు, షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అయిన అందే బాబయ్య,ఈటల రాజేందర్‌కు తెలంగాణ సాంప్రదాయ వంటకాలను వడ్డించి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ భోజనంలో తెలంగాణ రుచి ప్రతిబింబంగా మునక్కాయ కూరను ప్రత్యేకంగా వడ్డించారు. ఈ కూరతో పాటు మిగతా వంటకాలు కూడా ఈటలకి స్ఫూర్తిని కలిగేలా ప్రదర్శించారు. ఈ సందర్భంలో బాబయ్యస్థానికత మరియు సంప్రదాయం పెంచుకునేందుకు పాటిస్తున్న విధానాన్ని వివరించారు. ఈటల రాజేందర్ భోజనం చేస్తూ, తెలంగాణ సంప్రదాయ వంటకాల రుచి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు ఒకదానికి మరొకరు ఆత్మీయతను అందించారు. ఈ తరహా సంఘటనలు పార్టీకి ఆప్త బంధాలను గట్టిగానే పెంచుతాయని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.



# మందుబాబులకు అడ్డాగా మారిన వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల...


వేసవి సెలవుల్లో సైతం తరగతి గదులకు తాళాలు వేయ్యని వైనం,
-ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకునే నాధుడే లేడా,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని వేముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని తరగతి గదులకు వేసవి కాలం సెలవుల్లో కూడా తాళాలు వేయ్యడం లేదు. పాఠశాల ప్రిన్సిపల్ లోపమా లేదా ప్రభుత్వ పాఠశాలలు అనే లోకువ అర్థం కావడం లేదు. ఇదే చనువుగా మందుబాబులకు అడ్డాగా మారింది. చీకటి పడితే చాలు మందుబాబులుపాఠశాలగదిలో,కాంపౌండ్ లో కూర్చుని దర్జాగా మద్యం తాగుతున్నారు. తాగిన తర్వాత సీసాలు అక్కడే వదిలేసి వెళుతున్నారు. వేసవి సెలవుల తర్వాత ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడంతో విద్యార్థులను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటే భయపడుతున్నారు. మందుబాబులు మందు ప్రభుత్వ పాఠశాలలో మద్యం సేవించడంతో అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటున్నారో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల పట్ల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు,గ్రామస్తులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్పందించి మందుబాబుల ఆగడాలకు కళ్లెం వేయాలని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు.



# నేడు మండలానికి ఎమ్మెల్యే టీఆర్ఆర్ రాక

ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశత.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయుటకు వస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ చైర్మన్బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,జిల్లా నాయకులు, మండల నాయకులు, అధ్యక్ష,కార్యదర్శులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున సమయం మధ్యాహ్నం 2:00 గంటలకు కుల్కచర్ల రైతు వేదిక దగ్గరికి రావలసిందిగా కోరినారు.

# చదరంగంతోవిద్యార్థుల్లోమేధాశక్తి పెంపొందుతుంది

-జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ ప్రజా గొంతుక న్యూస్,(మే25) సూర్యాపేట:




చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్-11,17 విభాగాలలో బాలబాలికలకు చెస్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల విజేతలకు షీల్డ్ లు, మెమెంటోలు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. విద్యార్థులు నేడు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అండర్ -17 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి లోకమాన్య చారి, ద్వితీయ బహుమతి అఖిలేష్, తృతీయ బహుమతి శ్యాముల్, నాలుగో బహుమతి లక్ష్మీనరసింహ, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ఇందిర, ద్వితీయ బహుమతి అనంత లక్ష్మి, తృతీయ బహుమతి రమ్య గెలుపొందారు. అండర్-11 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి దక్షిత్, ద్వితీయ బహుమతి జతిన్ రెడ్డి, తృతీయ బహుమతి దేవాన్ష్, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సింధు సునన్య, ద్వితీయ బహుమతి ఆరాధ్య గెలుపొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీసాయి కుమార్, సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి,కోశాధికారి వెంకట మురళి, బాణాల వెంకటేశ్వర్లు, మాద రమేష్, ఎస్.మురళీ,బిక్షం, సందీప్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫిజు నియంత్రణ చట్టం తీసుకురావాలి

చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి బిబి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజులి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. ఆదివారం రోజున చౌటుప్పల్ మండలంలోని స్థానిక చందన ప్లే స్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మే 21నుండి 25 25 వరకు నిర్వహించడం జరిగింది. ఈరోజు విద్యార్థి ఉద్యమం క్లాస్ ను కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ నిర్మాణం విశిష్టత క్లాసును తాళ్ల నాగరాజు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ల నాగరాజు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారులను వచ్చి 16 నెలలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని నిమ్మకు నీరు ఎత్తినట్లు ఈ ప్రభుత్వం వివరిస్తుందని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించని దద్దమ్మ ప్రభుత్వమని, విద్యాశాఖ మంత్రి లేక సమస్యలు చెప్పుకుందామంటే వినే నాథుడు లేదని , పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని నాలుగు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ విడుదల కాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రైవేట్ విద్య సంస్థలో లక్షలాది రూపాయలు దోపిడీ కొనసాగుతుందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని చౌటుప్పల్ లో ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నమని, లేనియెడల జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మెడబోయిన మమత, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు కాసుల నరేష్ ఈళ్ల రాహుల్, జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు నరేందర్, భవాని శంకర్, నేహాల్, గాయత్రి, భారత్, శ్రీమాన్, సిద్దు, వరుణ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు....

# ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సాయి విద్యా మందిర్ హై స్కూల్ లో ఆదివారం రోజున 2004-05 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఈరోజు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు 20 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ ఒకచోట కలవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు అలాగే విద్యార్థి విద్యార్థులు అందరూ కలిసి ఆనాడు చదువు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానం సత్కరించారు అలాగే విద్యార్థులు గత మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు అలాగే అందరూ కలుసుకోవడం ఎంత సంతోషంగా ఉందని మరియు అందరు కలిసి వివిధ ఆటలు పాటలు పాడారు ఈ కార్యక్రమంలో సాయి విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయుడు మూర్తి గారు మరియు శ్రీనివాస్ అలాగే విద్యార్థిని విద్యార్థులు సుచరిత మధువిన్ స్పందన రేణుక గీతారాణి సుభాష్ శ్రీకాంత్ నరేందర్ రెడ్డి వినోద్ రెడ్డి శ్రీనివాస్ గౌస్ కరుణాకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుకు గురై కాంగ్రెస్ నాయకుడు మృతి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండల %౦ష% సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు (52) గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బండిమీద నుంచి కింద పడినట్లు సమాచారం.దీనిని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు హుటాహుటిన మధిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ఆత్కూరు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన దారా బాలరాజు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు.తొలుత మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈయన ఆ తర్వాత 2009 నుండి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పదవి చేపట్టిన ఎస్సీ సెల్ మండల బాధ్యతలు నేటి వరకు ఆయనే కొనసాగిస్తుండడం తెలిసిందే. డిప్యూటీ సీఎం అనుచరునిగా కోట్ల రూపాయల నిధులతో ఆత్కూరు గ్రామ అభివృద్ధిలో పార్టీ విస్తరణలో ప్రజా సంక్షేమ పథకాల అమల్లో నాయకునిగా ప్రజల మధ్య ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నారు. మధిర మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో తాను పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులలో ఒకనిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. దారా బాలరాజు మృతి చెందాడన్న వార్త కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆత్కూరు గ్రామంలో ఆయన కుటుంబంలో విషాదఛాయలు నింపాయి. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషయం పై కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన వారు మధ్యాహ్నంలోగా మధిరకు రానున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ సంతాపం.. దారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకట రమణ గుప్తా వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిడమానూరు వంశీ మాజీ జెడ్పీటీసీ సూరం శెట్టి నాగభూషణం కర్నాటి రామారావు పాటిబండ్లసత్యంబాబు అద్దంకి రవి మల్లాది వాసు రంగా హనుమంతరావు లతో పాటు పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే పార్టీకి చెందిన నాయకులు శీలం వెంకటరెడ్డి మిరియాల కాశి, తలుపుల వెంకటేశ్వర్లు, మైలవరపు చక్రి, కొన దనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు అనిల్ కుమార్ నెహ్రూ కరివేద సుధాకర్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఆత్కూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అయిజ సింగిల్ విండో ద్వారా దీర్ఘకాలిక,ట్రాక్టర్ మరియు హార్వెస్టర్ తదితర రుణాలు పొందండి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక ):




కర్షకమిత్ర,గోర్లు,బర్రెలు ఇతరత్రా పథకాలకు తక్కువ వడ్డీకే రైతులకు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా డిసిసిబి బ్యాంక్ నుండిదీర్ఘకాలిక రుణాలను మంజూరు చేస్తామని సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డిఅన్నారు.ఆదివారం నాడు సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతాంగం తమ అవసరాల కోసం వాణిజ్య బ్యాంకుల్లో రుణాలు దొరక్క, ప్రైవేటు వడ్డీ వ్యాపారు లను ఆశ్రయించి ఎక్కువ వడ్డీతో తమ పొలాలను నేరుగా వడ్డీ వ్యాపారులకు రిజిస్ట్రేషన్ చేసి అప్పులు తీసుకుంటున్నారు.పంటలు సరిగా పండక అధిక వడ్డీలతో పాటు మొత్తం చెల్లించలేక ఒకోసారి తమ వ్యవసాయ పోలాల నుకూడావడ్డీవ్యాపారులకేఅప్పుచెప్పిన సంఘటనలు కోకొల్లలని ఆయన అన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని సామాన్య రైతులకు తమకున్న 3 ఎకరాల లోపు పొలాన్ని సింగిల్ విండోకు మార్ట్ గేజ్ (తనఖా)చేసి గరిష్టంగా 10 లక్షల రూపాయలను ఒక రూపాయి వడ్డీకే ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు.ఈ అప్పును కూడా ప్రతి ఆరు నెలలకు ఒక్క లక్ష పదివేల రూపాయల చొప్పున, మొత్తం 14 కంతులు అనగా ఏడు సంవత్సరాలల్లో 15 లక్షల 40 వేల రూపాయలు వడ్డీ మరియు అసలు చెల్లించినట్లు అవుతుందని ఆయన తెలిపారు.ఇలా రైతులు తమ సొసైటీ ద్వారా రుణాలు పొందా లంటే, విధిగా డిసిసిబి బ్యాంకులో సిబిల్ రిపోర్టు తీయాల్సి ఉంటుం దని అందులో 650 పాయింట్లకు పైన ఉంటే అటువంటి వారికి రుణాలు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. సింగిల్ విండోలో రుణం పొందాలంటే అంతకు ముందు మరే ఇతర బ్యాంకుల్లో పంట రుణము లేదా దీర్ఘకాలిక రుణాలు ఉండకూడదని ఉంటే వాటిని డీసీసీబీ బ్యాంకు రుణం మంజూరు ఇచ్చేముందే చెల్లించాల్సి ఉంటుందన్నారు.రుణం తీసుకునే రైతులు తమ పట్టాదారు పాసుబుక్కును వారు ఇంతకుముందు వేరే వ్యక్తులతో కొని ఉంటే అట్టి రిజిస్టర్ డాక్యు మెంట్ మరియు రెవెన్యూ ప్రొసీ డింగ్స్, వారసుల పొలాలు విరాస తు ద్వారా ఖాతా మారి ఉంటే రెవెన్యూ అధికారులు ఇచ్చే ప్రొసి డింగ్స్, అదేవిధంగా గతంలో ఉన్న పాత టైటిల్ %డ% పట్టాదారు పాస్ బుక్కులు కూడా సమర్పించాల్సి ఉంటుందన్నారు.అలాగే రెవెన్యూ శాఖ నుంచి ఖాస్రాపహానీ,పాత ఆర్ ఓ ఆర్ 2008-09పహాని లు ఇవ్వాల్సి ఉంటుందని వీటన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి అర్హతఉంటే, వాటిని డిసిసిబి బ్యాంకుకు పంపి మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు.రైతు సమర్పించే డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్న పక్షంలో గరిష్టంగా ఒక నెలలోపు రుణం మంజూరు చేయించి వారి అకౌంటులకు జమ చేస్తామని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా పై పేర్కొన్న డాక్యుమెంట్ల ద్వారా వ్యవసాయ పనిముట్ల స్కీం (అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్కీం)కిందట్రాక్టర్,హార్వెస్టర్,ఇతరత్రా వాటికి కూడా తొమ్మిది శాతం వడ్డీతోనే రుణాలు పొందే అవకాశం ఉంటుందని,రైతులు తమ కంతు లను సక్రమంగా చెల్లించిన వారికి కేంద్ర ప్రభుత్వం మూడు శాతం వడ్డీని తిరిగి రైతుల అకౌంట్లోకి జమ చేస్తుందని,దీనివల్ల కేవలం 6% వడ్డీకే అనగా 50 పైసల వడ్డీకే రుణాలు పొందే అవకాశాన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి బ్యాంక్ అధ్యక్షుడు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి గారులి కల్పించారని ఆయన రైతాంగానికి వివరించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

కుల్కచర్ల ఎస్సై.రమేష్ కుమార్



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గ్రామ శివారులో బొంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మెతుకు ప్రభాకర్, దండు రామకృష్ణ ట్రాక్టర్లను తెల్లవారు జామున పోలీసులు గస్తీ చేస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను కుల్కచర్ల పోలీసులు పట్టుకున్నారని స్థానిక ఎస్సై.రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అట్టి ట్రాక్టర్ యజమానులను విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేనికారణంగా అట్టి ట్రాక్టర్ మరియు యజమానుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలిసిన విద్యా కుసుమాలు ..

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి




25 మే 2025 న్యూస్ టుడే తరిగొప్పుల 2020బి 2021 వ సంవత్సరం తరిగొప్పుల మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం అనేది ఒక గొప్ప అనుభూతి అని విద్యార్థిని విద్యార్థులు తెలిపారు .అలాగే మాకు బోధించినటువంటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు అడుగుజాడలో నడుచుకుంటూ మేము మా జీవితంలో ఉన్నత స్థానాన్ని అధిగమించే విధంగా కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ ఎంత స్టేజ్ కి ఎదిగిన ఎంత ఎత్తుకేదినా కూడా పాఠశాల విద్యా అన్నిటికి ఒక మార్గదర్శకం .ఈ సందర్భంగా ఈరోజు అందరం కలుసుకోవడం అనేది ఒక గొప్ప శుభసూచకం .ఇకనుంచి మన ప్రతి సంవత్సరం మనందరం కలుసుకునే విధంగా ఏర్పాటు చేసుకుందాం. మనలో ఉండేటువంటి సాధక బాధలు అన్నీ కూడా పంచుకుందాం. ఈ సందర్భంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి మా మిత్ర బృందం అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి గురువర్యులకు విద్యార్థిని విద్యార్థులకుకూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ ఆత్మీయ సమ్మేళనంలో వెంక రెడ్డి సార్, యాదగిరి సార్,శ్రీనివాస్ సార్ బయన్న సార్ రాజ కొమురయ్య సార్ ఆంజనేయ సార్ జయమ్మ మేడం, వెంకయ్య సార్ ,ఆంజనేయ సార్ సత్యనారాయణ సార్ ,అలాగే మిగతా గురువర్యులు అందరు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మంచినీళ్ల చిరంజీవి, తాటికొండ పెద్దన్న, తాటి శ్రీనివాస్ ,బొల్లు రాజు, మా శెట్టి సందీప్ ,తాటి రాజు, మంచినీళ్ళ ప్రభాకర్, బి మహేష్ ,పరశురాములు ,వీరు, రవి, ,శోభా ,రేష్మ ,కరుణా ,పరమేశ్వరి, జ్యోతి, కళ ,రజిత తదితరులు పాల్గొన్నారు

# మల్దకల్ క్షేత్రాన్ని సందర్శించిన గోల్డ్ సిక్క చీఫ్ గవర్నెన్స్ ఆఫీసర్ ప్రతాప్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్దకల్ గ్రామంలోని అపర తిరుమల గా పిలవడే శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు గోల్డ్ సిక్క చీఫ్ గవర్నమెంట్ ఆఫీసర్ ప్రతాప్ మరియు శాంతినగర్ వాసవులు గ్రూప్ ప్రచార సేవా సమితి అధ్యక్షులు గాయత్రి శ్రీనివాసులు కుటుంబ సమేతం గా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాన్యశ్రీ ప్రహ్లాద రావు వారికి సాదర స్వాగతం పలికి అనంతరం శేష వస్త్రంతో వారిని సన్మానించి ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందించడం జరిగింది. అనంతరం వారు సంకాపురం మరియు జోగులాంబ అమ్మవారి ఆలయాల దర్శనానికి బయలుదేరి వెళ్లారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష...

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,- గ్రామపాలన అధికారుల రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గుంతక):



జోగులాంబ గద్వాల జిల్లా లో ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు మొత్తం 81 అభ్యర్థుల్లో 77 మంది హాజరై,4 మంది గైర్హాజ రుకాగా,పరీక్ష 95.06% హాజరు శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్,పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్,తదితరులు పాల్గొన్నారు.

# గండదీప కవిత్వ పుస్తకావిష్కరణ సభ లోఉపాధ్యాయుడుశివకుమార్సన్మానం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల్ జిల్లా: ఈ రోజు హైద్రాబాద్ లో జరిగిన చేతివృత్తులు మరియు మనం మార్చిపోతున్న కలలు చిన్న తనం లో ఆడుకున్న ఆటలగురించి తెలిపే ప్రయత్నం లో గ%శీ%దదీపం అను పూస్తకం లో క్రోడీకరించి తెలపటం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మన జిల్లా నుంచి ఉపాధ్యాయుడు శివకుమార్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో శివకుమార్ పంచకర్మ వృత్తుల గురించి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలలో చేతివృత్తులు కనుమెరుగైనవి. ఈ వృత్తులను రాబోయే రోజులలో ఈ చేతిపని చేయు వారును ప్రోత్సహేంచక పోతే రాబోయే తరం వారు మరిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు.చేతి వృత్తులు విశ్వకర్మ నుంచి మొదలైంది. వాళ్ళ లేనట్టు అయితే ఈ రోజు ఇన్ని కళాఖండాలు ఉండేవి కాదు.ఈ రోజు మనం చూస్తున్న శిల్పకళ ఆ తరం చేతివృత్తులు వారు చేసినవారు. విశ్వకర్మ కులాల వారీనీ అభివృద్ధి చేయాలని,వీరికి సరైన నాయకత్వం ఇచ్చి వారిని అభివృద్ధి చేయాలని, కొన్ని జాతులను అభివృద్ధి కానీవకుండ చాలా ప్రయత్నం జెరుగుతున్నవి. ఈ చేతి వృత్తులు వారు అభివృద్ధి చేయకుండా చాలా శక్తులు అడ్డుకున్నాయి.వీరు వాణిజ్య పరంగా అభివృద్ధి చేందుతే వీరి ఎవ్వరూ ఆపలేరని చేతివృత్తులాను అన్నారు.

# సీతారాంపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. సీతారాంపురం గ్రామంలో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యుత్ అవసరాల దృష్ట్యా ములకపాడు సబ్ స్టేషన్ నుంచి సుమారు 8 కిలోమీటర్ల విద్యుత్ లైన్ నిర్మాణానికి 70 లక్షల రూపాయల నిధులను రాష్ట్ర విద్యుత్ శాఖ అధికారులు కేటాయించారు. ఇదే బడ్జెట్ కు అదనంగా మరికొంత నిధులు కేటాయించి, అదే ప్రాంతంలో ఒక సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తే, సీతారాంపురం గ్రామం తో పాటుగా పరిసర గ్రామాల ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయవచ్చని తెలిపారు. గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామ అభివృద్ధికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని వీరమాచినేని వినిల్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించే వీలుంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు విద్యుత్ లైన్ నిర్మాణాన్ని పునః పరిశీలించి, సీతారాంపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించేందుకు కృషి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి, ఆయనకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నటరాజ స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శీరపు అప్పల రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల భాస్కర్ కు అంబేద్కర్ యువజన సంఘం ఘన సన్మానం



ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన నిర్మాల భాస్కర్ కు దళిత రత్న అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంకటి రమేష్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దండోరా ఉద్యమంలో పాల్గొంటూ మూడు దశాబ్దాలుగా మాదిగ జాతికి సేవలు అందిస్తూ ఆ మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో చురుకుగా పాల్గొంటూ అన్నింటిలో ముందుండి పనిచేస్తున్నందుకుగాను దళితరత్న అవార్డును అందుకున్నారనిఇది గర్వకారణం అని కొనియాడారు.అనంతరం నిర్మల భాస్కర్ ని పూలమాల,శాలువా,మెమొంటోతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు నిర్మా లరత్నం,,సంకటి రామచంద్రం,ఆత్మకూరు శ్రీనివాస్,రైట్ ప్రొడక్షన్ మండల నాయకులు నిర్మల రామ్ మల్లయ్య,సంకటి పరుశురాం,గ్యాదరి నరసింహులు,సంకటి పరిషి,చెరుపెల్లి రవి,సంకటి రాములు,సంకటి శ్రీధర్,నిర్మల వినయ్,సంకటి సంపత్ తదితరులు పాల్గొన్నారు. సన్మానించిన ప్రతి ఒక్కరికి భాస్కర్ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# కామ రక్షతకు ఘనంగా నివాళులు అర్పించిన ఎంఎల్ పార్టీ నాయకులు




ప్రజా గొంతుక న్యూస్ మధిర /ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయ్ కామ పుల్లయ్య - నాగరత్నం రెండవ కుమారుడు కామ శ్రీనివాసరావు - ఝాన్సీ దంపతుల ప్రధమ కుమార్తె కామ రక్షిత(12) అకాల మరణం చెందగా ఆమె జ్ఞాపకార్థ కూడిక సందర్భంగా శ్రీనివాస్ శ్రేయోభిలాషులు మిత్రులు ఎం ల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా హమాలీ జిల్లా నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు హమాలి డివిజన్ నాయకులు తాళ్ల శ్రీను పాశం అప్పారావు డి శ్రీను ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు రక్షిత బాబాయి మరియు మనస్సాక్షి గొంతుక న్యూస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కామా శ్రీహరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగా, పెసరు, పచ్చి రొట్టె ఎరువు విత్తనాలు వెంటనే సరఫరా చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ // జమ్మికుంట ప్రతినిధి// రాజు యాదవ్ ఇల్లంతకుంట:ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రం లో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీసన్ లో రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీ పై వెంటనే అందజేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. . ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రైతులు అత్యధికంగా వరి సాగు చేస్తున్నారని అన్నారు. పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ, పెసరు, విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అన్నారు. ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించినప్పటికీ. జూన్ నెల వస్తున్నా ఇప్పటివరకు పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కరీంనగర్ జిల్లాలో పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ విత్తనాలను సత్వరమే సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం.



## సారీ ఫంక్షన్ లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 25 మే 2025మడిపల్లి మండలంలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ చెందిన పూర్వ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత గౌరవ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ కూతురి యొక్క సారీ ఫంక్షన్ కొండ శ్రీనివాస్ యొక్క పెళ్లిరోజు శుభాకాంక్షలు పురస్కరించుకొని పూర్వ ఉపాధ్యాయులు కామర్స్ తిరుపతి సార్ భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు శ్రీశైలం మహేందర్ నర్సింలు సుధాకర్ తదితరులు పాల్గొని కొండ శ్రీనివాస్ గారి కూతురుకు కొండ శ్రీనివాస్ గారికి అభినందనలు తెలియజేస్తూ ప్రత్యేకంగా పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించడం జరిగినది

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాగొంతుక(పాపన్నపేట, 25 మే)16 ఏళ్ల క్రితం కలిసి చదివారు. ఆడుతూ పాడుతూ బాల్యాన్ని గడిపారు. 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకచోట కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వివరాల్లోకి వెళితే పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008- 2009 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాడు విద్యాబోధన చేసిన గురువులను ఆహ్వానించి వారిని అత్యంత గౌరవంగా శాలువాలతో సత్కరించి వారి నుండి ఆశీర్వచనాలు తీసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు వారి వారి గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను ఒకరితో మరొకరు పంచుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ సహపంక్తి భోజనం చేశారు. రోజంతా ఆనందంగా గడిపిన వారు మాట్లాడుతూ చిన్నప్పటి స్నేహితులందరం ఒకచోట కలిసి రోజంతా గడపడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, శివరాజ్, సంతోష్ కుమార్, సీతారాములు, పిఈటి మధు, సల్మాన్ రాజ్, పెంటయ్య, విమల మరియు పూర్వ విద్యార్థులు రేవతి, దివ్య, రజిత, అర్చన, శ్రీలత,సతీష్ కుమార్,సద్దాం హుస్సేన్, నవీన్ రెడ్డి, ముజీబ్, ఇమ్రాన్, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.



## 1987-88 పదవతరగతి బ్యాచ్,మిత్రుల,సమావేశం...

### బ్యాచ్ లీడర్, జిల్లేడు దీన్నే రాధ కృష్ణారెడ్డి...



ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

1987-88,పదవతరగతి బ్యాచ్,ఆధ్వర్యంలో మే నెలలోజరగవలసినగెట్ టుగెదర్,సమావేశంను అనివార్యకారణాలవలనవాయిదాపడినందున తిరిగిజూన్ నెల (8) వ తేది(ఆదివారం)న,పూర్వవిద్యార్థులసమావేశంను జరుపుకోవాలని, శాంతినగర్,లోని,తిరుమలరావుస్వగృహంనందున హాజరైన కమిటీ సభ్యులసమక్షంలోతీర్మానంచేయడంజరిగింది

అట్టిసమావేశమంనకుగురువులకుసత్కారం,నిమిత్తంపూలమాలలు,శాలువాలుమరియుగెట్,టుగెదర్,సమావేశంనకుస్టేజిసౌండ్,సిస్టంభోజనాలఖర్చులకు,సంబంధించి,రూ 5000/-లువిధిగా (చంద్రశేఖర్,శెట్టి,రామాపురంఫోన్.నెంబర్,9505352337కుచెల్లించాలనినాటిసమావేశంలో హాజరైనకమిటీసభ్యులసమక్షంలోతీర్మానంచేయడంజరిగింది.కాబట్టిఈవిషయంపై,అందరూ వారి వారిసలహాలు,సూచనలుఇచ్చిగెట్,టుగెదర్,సమావేశాన్నిప్రతిఒక్కరుబాధ్యతగాతీసుకొనిసహకరించగలనీ,1987-88 పదవ తరగతి బ్యాచ్ లీడర్,జిల్లేడుదీన్నేరాధాకృష్ణారెడ్డిమిత్రులందరికీమీడియాద్వారాతెలియజేశారు.ఇట్టి గెట్టు,గెదర్ సమావేశానికివిద్యనేర్పినగురువులు ఎం.ఎన్. కిష్టప్ప(తెలుగుపండితుడు)హెచ్.సవారన్న,మరియుసురేంద్రగురువులుహాజరవుతారనికూడాఆయనతెలియజేశారు.

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా గొంతుక ):తెలంగాణ ఛైర్ పర్సన్ గా నియమితులైన ఎంపీ, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీ.కే.అరుణమ్మ కి శాలువా సత్కరించి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశా రు.బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్ రాములు మాజీ కౌన్సిలర్ త్యాగరాజు ఆర్ ఆర్.శ్రీనివాస్ ఎస్ వి యం నారాయణగౌడ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

### అర్థగణాంక శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు



ప్రజా గొంతుక న్యూస్,(మే25) సూర్యాపేట: ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని అర్ధ గణాంక శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్ లో ఎం జెడ్ బ్యాంకెట్ మినీ ఫంక్షన్ హాల్లో ఆదివారం అర్ధగణాంక శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాధక బాధకాలు అన్నింటిని సర్దుకుపోతూ అర్ధగణాంక శాఖలో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అర్ధ గణాంక శాఖలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విధులు నిర్వర్తించిన వారు, ప్రస్తుతం నిర్వహిస్తున్నవారు ఒకే వేదిక దగ్గర కలుసుకోవడం సంతోషదాయకమ అన్నారు. కార్యక్రమంలో అర్ధగణాక శాఖ రాష్ట్ర సెక్రటరీ పంతుల హరికృష్ణ, అర్ధగనాక శాఖ మాజీ సంచాలకులు దయానంద్, వివిధ జిల్లాల సిపిఓ లు ఎల్, కిషన్, గూడా వెంకటేశ్వర్లు, జీవరత్నం, సురభి వెంకటేశ్వర్లు, వేణుమాధవ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జాన్ మియా, కార్యదర్శి దున్న శ్యామ్, టెసా జిల్లా అధ్యక్షులు సి, హెచ్ అశోక్ బాబు, యాదాద్రి నల్లగొండ జిల్లాల అధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు, వివిధ హోదాల్లో పనిచేసిన అర్ధగణాంక శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు





## ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక మే 25 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:మండల పరిధి లో రింగిరెడ్డిపల్లి గ్రామంలో గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.యువత శారీరకంగ మానసికంగా దృఢంగా తయారవ్వాలంటే క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.క్రీడల ద్వారా స్నేహబంధాలు క్రమశిక్షణ పట్టుదల పెంపొందుతాయని,ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందని గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు కీలకం అని తెలిపుతూ నిర్వాహకులను అభినందించారు.అదేవిధంగా గ్రామీణ యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా ఆటలతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.గ్రామీణ స్థాయి యువతీయువకులకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో ప్రభుత్వం నుంచి ఎల్లపుడు ప్రోత్సాహం అందిస్తామన్నారు.గ్యాంగ్ వార్ సభ్యులు సామజిక సేవాకార్యక్రమాలను చేపట్టి మండల ప్రజలను చైతన్యవంతులుగా తయారు చేయాలన్నారు ల్.గ్యాంగ్ వార్ యూత్ సభ్యులకు ప్రోత్సాహం అందిస్తానని మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ రోడ్ డివైడింగ్ పనులతోపాటు,పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.చౌటిగూడెం గ్రామంలో వైభవంగా జరుగుతున్న అంకమ్మ అమ్మవారి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.వీకే రామవరం గ్రామంలో విద్యుత్ షాక్ తో అకాల మరణం చెందిన కోర్స అరవింద్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వపరంగా పరంగా సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు.పూసుగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన తేజావత్ నంద ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు తాంద్ర ప్రభాకర్ ,మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి,మాజీ సర్పంచులు కారం సుధీర్ కుమార్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిమే వంశీ,శనగపాటి రవి,కోండ్రు భాస్కర్,గడ్డం రాములు కీసరి సమ్మయ్య,మడకం చిరుమప్ప,పత్తిలాల్ శ్రీను మరియు కొండ్రు సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర

శేరిలింగంపల్లి ప్రతినిధి మే 25 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి అనంతరం డ్రైనేజీ పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చుటకై సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ . అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారీ, వీరేందర్, జనార్ధన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, దస్తగిరి, ఇమ్రాన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు

శేరిలింగంపల్లి ప్రతినిధి మే 25 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రేణుక ప్రభాకర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణపతి కౌతం, పుష్పాంజలి, రామదాసు కీర్తన, స్వరజతి, ధనశ్రీ తిల్లాన, కళింగ నర్తన తిల్లాన, ఆడెనమ్మా, అన్నమాచార్య కీర్తనలు, నృసింహ స్వామి కీర్తన, హనుమాన్ చాలీసా, మంగళం అంశాలను శ్రావణి, ప్రణతి, గీతికా, రీతిక, దేవిక, లాస్య, భావ్య, ఐషాని, చక్రిత, వైష్ణవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం అవిష్కరించిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం సర్వాపూర్ కొత్తపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహన్ని అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, కొత్తూరు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి,దారం ఆదిరెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,మ్యాక లక్ష్మణ్,బోట్ల ప్రసాద్ , సంత ప్రకాష్ రెడ్డి, ఆగంతపు వంశీ, కంచర్ల లక్ష్మణ చారి ,సంగని రవి ,హనుమంతు,మిర్తి శీను,రమణ పటేల్,బండి రవి, కట్కూరి ప్రశాంత్ , వీరబత్తిని ప్రసాద్, ప్రతాప్, మద్రి లక్ష్మణ్, భీమయ్య శ్రీనివాస్ ,నలువల సంజీవ్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, బట్టు విజయ్, నక్క విజయ్,కొత్తూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు



# గబ్బెట గోపాల్ రెడ్డి స్థూపం ఆవిష్కరణ





ప్రజా గొంతుక బచ్చన్నపేట :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ గంగసాని (గొబ్బెట) గోపాల్ రెడ్డి స్మారక స్తూపం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్మాణం చేశారు. స్థూప ఆవిష్కరించడానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జగ్గుల జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరై గంగసాని గోపాల్ రెడ్డి స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం గోపాల్ నగర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభకు గోపాల్ నగర్ శాఖ కార్యదర్శి పర్వతం నరసింహులు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ నాడు సాగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో గోపాల్ రెడ్డి కీలక భూమిక పోషించి ఎఱ్రజెండా నాయకత్వంలో తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల భూములు నుండి పది లక్షల ఎకరాల భూమిని అంచిన చరిత్ర ఎఱ్రజెండాది అన్నారు. గోపాల్ రెడ్డి ఆంధ్రమహా సభలో సభ్యునిగా ఉండి ఈ బచ్చన్నపేట ప్రాంతంలో ఇళ్ల స్థలాలు,సాగు భూములు పంచి పెట్టిన గొప్ప మహానేత గోపాల్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గానికి మొట్టమొదటి శాసనసభ్యులుగా ఎన్నికై జనగామ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు అందించినటువంటి గొప్ప త్యాగ సీలి గోపాల్ రెడ్డి అన్నారు. ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎఱ్రజెండా ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందన్నారు. ఎఱ్రజెండాతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రాబోవు కాలం అంతా ఎఱ్ర జెండా రాజ్యమే అని వారన్నారు. ఆనాటి అమరవీరుల త్యాగాలను వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడం కోసమే ఇలాంటి స్తూపాలు నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవి సంపదను బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీలకు కట్టబెట్టి ప్రయత్నంలో ఆదివాసులపై అకారణంగా కాల్పులు జరుపుతూ ఎన్కౌంటర్ పేరుతో గిరిజనులపై ఆదివాసులను పొట్టన పెట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని ఆదివాసుల భూములను రక్షించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, రాపర్తి రాజు,ఇర్రి అహల్య,బొట్ల శేఖర్,బచ్చన్నపేట మండల ఇన్చార్జి సుంచు విజేందర్ , జోగు ప్రకాష్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, ఎండి షబానా, గుండె బోయిన రాజు, రావుల రవీందర్ రెడ్డి, అన్న బోయిన రాజు, తాడెం రాములు, భైరగొని బల రాములు ఎంజ ఎల్లయ్య, మన్నే లక్ష్మి కల్పన రామగళ్ళ అశోక్ కడకంచి బాలరాజ్, గంధ మల్ల మనోహర్ గంధ మల్ల నరసింహ స్వామి, కనకయ్య రవి బాలరాజు కర్రే రాములు అన్నబోయిన శీను రాజేశ్వరి పొన్నాల రాజవ్వ చొక్కామ్ సులోచన తదితరులు పాల్గొన్నారు.